విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
గురువారం 11, డిసెంబరు 2025

కంచెకు వేలాడుతున్న కరెంటు తీగలు..!

రైతుల గోడు పట్టించుకోని విద్యుత్ అధికారులు

విశాలాంధ్ర-కూనవరం : రైతుల వ్యవసాయ మోటర్ల కోసం పొలాల్లో వేసిన త్రీఫేస్ విద్యుత్తు లైను పనులు సగం చేసి చేతులు దులుపుకున్నారు విద్యుత్ శాఖ అధికారులు. బొందలవాయ 11 కెవి విద్యుత్ స్తంభాలు నిలబెట్టి ఆ స్తంభాల ఎత్తులో కరెంట్ తీగలను అమర్చకుండా వదిలేయడంతో రైతులు పలుమార్లు చెప్పి చేసేది లేక కంచెల వెంబటి కర్రల సాయంతో ప్రమాదకరమైన విద్యుత్ తీగలను కట్టుకున్నారు. ఆ తీగల నుంచి త్రీఫేస్ కరెంటు సరఫరా అవుతుంది. గతంలో కూడా పొలాల్లో విద్యుత్ ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయి. కొద్దిపాటి నిర్లక్ష్యం వల్ల కూడా ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. విద్యుత్ అధికారులు స్పందించి తీగలను స్తంభాల పైన కట్టాలని రైతులు కోరుతున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణంపై హర్షం

విశాలాంధ్ర-జి. మాడుగుల : మండలంలో సొలభం పంచాయితీ వంజంగిపాడు. గ్రామంలో సీసీ రోడ్డు మంజూరుపై స్థానికులు హర్షం ప్రకటించారు. ఈ మేరకు బుధవారం స్థానిక సర్పంచ్ హనుమంత రావు, పెసా ఉప అధ్యక్షుడు రామక ృష? ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉపాధి నిధులు రూ. 20 లక్షల అంచనా వ్యయంతో ఈ రహదారి పనులు చేపడుతున్నట్టు వారు స్పష్టం చేశారు. రహదారి సమస్యపై స్పందించి సకాలంలో రోడ్డు సౌకర్యానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్‌ని ఈ సందర్భంగా క ృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు మాజీ ఎంపీపీ ఎం. వెంకట గంగరాజుతో కలిసి కొబ్బరి కాయ కొట్టి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, రామరాజు, మాజీ ఎంపిటిసి. బాలయ్యదొర, అబ్బాయిదొర, మురళి దొర, పంచాయితీ రాజ్ శాఖ ఇంజినీర్ అధికారి మాణిక్యం. బి.మత్స్యకొండబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో భూగర్భ నీటి వనరులను ఆధ్యాత్మికత ధోరణిలో కాపాడుకోవాలి

- బోర్లను ఉపయోగించి సంవత్సరం పాటు పండించి పంటలకు భూగర్భ జలాలను పెంచే విధంగా ఇంకుడ గుంతల ద్వారా జలాలను పెంచాలి
- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : మన పూర్వీకులు ఆచరించిన ఆధ్యాత్మిక ధోరణి లో ప్రకృతిని పూజించి, ఇంకుడు గుంతలు చెరువులు ఏర్పాటు చేసి కాపాడటం వల్ల భూగర్భ జలాలను పెంపొందించి భవిష్యత్ తరాలకు నీటి వనరులు అందించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ప్రభుత్వ కేంద్రీయ భూగర్భ జలమండలి దక్షిణ క్షేత్రం, హైదరాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగ కార్యాలయము విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో రైతులతో,ప్రజలతో చర్చాగోష్టి కార్యక్రమంలో అల్లూరు సీతారామరాజు జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధి,జల యాజమాన్య వనరుల మ్యాపింగ్ మరియు నిర్వహణపై ప్రత్యేక దృష్టి కార్యక్రమం ను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్షపాతం నమోదు, భూగర్భ జలాలు అధికంగా ఉన్ననూ భూగర్భ జలాలను వినియోగించుకోవడంలో వెనుకబడి పోతున్నామని, దానిని అధిగమించి జిల్లాలోని గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందించే విధముగా జిల్లా భూగర్భ జల వనరుల శాఖ, ఆర్ బ్ల్యుఎస్, డ్వామా శాఖల సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు. తూర్పు కనుమలు ప్రకృతి రమణీయతతో అలారారుతున్నాయని ఉత్తరాంధ్రలో కొన్ని వేల, లక్షల ఎకరాలకు సాగునీరు ఉత్తరాంధ్రలో కొన్ని వందల గ్రామాలకు త్రాగునీరు అందిస్తున్నా యని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని లేని పక్షంలో ఆయా ప్రాంతాల్లో భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలోని 22 మండలాల్లో వర్షపాతం లోటు లేకున్నను నీటి నిల్వ, నీటి నాణ్యత, భవిష్యత్తులో ఎలా కాపాడుకోవాలని దానిపై జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రచిస్తుందన్నారు. జిల్లాలో గోదావరి,ఏలేరు, తాండవ శారద, గోస్థని మొదలగు నదులు ప్రవహిస్తున్నాయని వాటి ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెంచుతున్నామని దానితో పాటుగా జిల్లాలో ఉన్నటువంటి ప్రజలు అందుబాటులో ఉన్నటువంటి నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

పది ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి : ఐటీడీఏ పీవో

విశాలాంధ్ర-భామిని : పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు.ఈ మేరకు బుధవారం ఆయన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి పెట్టి అదనపు తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతిరోజు చదవాలని సూచించారు. పదవ తరగతిలో బాగా చదివి ఎక్కువ మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అదే విధంగా పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి శివకుమార్, బి రవికుమార్, రామకృష్ణ, అప్పారావు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలపై గన్నవరం రైతుల వినతి

ఇరిగేషన్ శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూల స్పందన

విశాలాంధ్ర-ఎటపాక : చింతూరు డివిజన్ పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలైన ఎటపాక మండలంలో ఇంకా పరిష్కారం కాని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలకు సంబంధించిన భూములు, నివాస హక్కులు,పునరావాస చర్యలపై బుధవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. గన్నవరం ప్రాంతానికి చెందిన కరి వెంకట్రావు ,కరి చిన్న శ్రీనివాసరావు, మాచినేని వెంకన్న ,మండలపు సత్యనారాయణ స్థానిక రైతులు ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని అమరావతిలో ప్రత్యేకంగా కలిసి తమ సమస్యలను వినిపించారు.ఈ సందర్భంగా, రైతులు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ కారణంగా తమ భూములు కోల్పోయినా, ఇప్పటికీ పూర్తి స్థాయి పునరావాసం జరగలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూసేకరణ ,భూ పరిహారం, సౌకర్యాలు ఇంకా అమలు దశలోనే ఉన్నాయని తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని, కుటుంబాలు స్థిరపడేందుకు ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.వారి సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల సమస్యల పట్ల పూర్తి నిబద్ధతతో వ్యవహరిస్తోందని తెలిపారు. "మీ ఆందోళనలు న్యాయమైనవే. మీకు తగిన న్యాయం తప్పకుండా చేస్తాం. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల పంపిణీ, పునరావాస చర్యలు వేగవంతం చేసే విధంగా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తాను' అని రైతులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రైతులు మంత్రి స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, త్వరితగతిన పరిపాలన నిర్ణయాలు అమలు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా వినడం, వాటి పరిష్కారానికి ముందడుగు వేయడం పట్ల స్థానిక ప్రజలు మంత్రి నిమ్మల రామానాయుడు విధానాన్ని అభినందిస్తున్నారు.

తున్నూరుకు రోడ్డు వేయరూ....

మౌలిక సదుపాయాలకు దూరంగా తున్నూరు

విశాలాంధ్ర-దేవీపట్నం : మండలంలో మారు మూల పంచాయతీ గ్రామం తున్నూరు. ఈ గ్రామానికి వెళ్లాలంటే రంపచోడవరం దాటి 30-40కిలోమీటర్లు దాటి ప్రయాణించాలి. మండల కేంద్రానికి ఆ గ్రామ ప్రజలేవ్వరైనా రావాలంటే తల ప్రాణం తోకకు వస్తుందనే చెప్పాలి. ఆ గ్రామానికి చేరాలంటే కాకవాడ గండి ఎక్కి చేరాలి. ఈ క్రమం లో ప్రయాస తో కూడిన ప్రయాణం గా అక్కడ ప్రజలు భావిస్తారు. మండల కేంద్రం ఇందుకూరు పేట రావాలంటే రంపచోడవరం దాటి సుమారు 70-80కిలోమీటర్లు దాటి ప్రయాణం చేయాలి. వచ్చిన పని సకాలంలో పూర్తి కాకపోతే వారి అవస్థలు అన్నీ ఇన్నీ కాదు. పూర్తి గా గిరిజనులు నివసించే ఈ గ్రామం అభివ ృద్ధి కి ఆమడ దూరంలో ఉంది. పక్కా రోడ్డు లేక అక్కడ గిరిజనులు నానావస్థలు పడుతున్నారు. ఈ గ్రామానికే కాదు ఈ గ్రామ పంచాయతీ లో ఉన్న గ్రామాలు పరిస్థితి మరి అధ్వాన్నం కొన్ని గ్రామాలు పోలవరం ప్రాజెక్టు లో ముంపుకు గురి కాగా మిగిలిన గ్రామాలు రంపచోడవరం తిరగేసుకొని వెళ్ళాలి. పోలవరం జిల్లా చేయక మునుపు రంపచోడవరం 11మండలాలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే వ్యయ ప్రయాసలు కోర్చి వందలాది కిలోమీటర్లు ఎలాగా వెళ్ళాల్సి వచ్చేదొ అలాంటి పరిస్థితి ఈ గ్రామ ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే. అధికారులు కూడా ఏడాది లో ఒకటి రెండు సార్లు వెళతారు. ఉద్యోగులు వెళ్తే పుణ్యం వెళ్లక పోతే అంతే అన్నట్లు ఉంటుంది. ఆధునిక కాలంలో కూడా ఇలాంటి గ్రామాలు ఉంటాయా అంటే ఇదే నిదర్శనం. ప్రభుత్వ అవసరాల ఉన్న ప్రజల కోసం నెలకు ఒకటి రెండు సార్లు వాళ్ళ గ్రామానికి వెళ్లి ప్రజలు పనులు చేస్తే ఎంతో ప్రజలకు ప్రయోజనంగా ఉంటుంది.

జమలమ్మ దహన సంస్కారాలకు సర్పంచ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెదబయలు/పాడేరు : కొత్త రూడకోట గ్రామ కాపరస్తుడైన సింగోయి నల్ల బాలన్న సతీమణి జమలమ్మ బుధవారం తుది శ్వాస విడిచిన సంగతి తెలుసుకొని హుటా హుటిన కొత్త రూఢకోట గ్రామానికి చేరుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి దాన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం రూడకోట పంచాయతీ సర్పంచ్ కాతారి సురేష్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఎటువంటి అధర్య పడద్దని, అన్ని విధాలుగా మీకు అండగా ఉంటానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో బూత్ వారీగా పరిశీలన : ఏఎంసీ చైర్మన్ బి.లక్ష్మి

విశాలాంధ్ర-జి.మాడుగుల : జి మాడుగుల మండలంలో జి మాడుగుల, వంతల, కుంబిడిసింగి సింగి పంచాయతీలకు సంబంధించిన కొన్ని బూతులను పార్టీ అధిష్టానం సూచనల మేరకు బుధవారం పరిశీలించడం జరిగింది. బూతు స్థాయిలో పార్టీ బలోపేతం చేయడం కోసం బూతుల వారీగా ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకొని బూత్‌ల పరిస్థితి తెలుసుకొని ప్రతి బూతులను 60 రోజులపాటు ప్రణాళిక ఏర్పాటుచేసి వాటి యొక్క విధి విధానాలు ఏ విధంగా చేయాలని పరిశీలకులు అరకు ఏఎంసీ చైర్మన్ లక్ష్మి తెలిపారు. అలాగే రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ మండల బాడి మరియు క్లస్టర్ యూనిట్, అనుబంధం సంఘాలతో సమన్యాయం ఏర్పాటు చేసుకొని మండలంలో మండలంలో ఉన్న ప్రతి బూత్‌లో అధిక మెజార్టీ కోసం నాయకులందరూ పనిచేయాలని, అధిష్టానం చూపిస్తున్న సూచనలు అనుసరించాలని, మై టీడిపి యాప్ ద్వారా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి విషయాలని ప్రతి ఒక్కరికి తెలియజేసేలాగా గ్రామ స్థాయి నుంచి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు సోమలి చిట్టిబాబు, మండల అధ్యక్షులు వంతాల కొండలరావు, ఉపాధ్యక్షులు మత్స్యరాస .నారాయణ రాజు ,కుంబిడి సింగి సర్పంచ్ పలాసి కృష్ణమూర్తి, ఎంపీటీసీ మాతే రామారావు, బి.బి పోతురాజు మాస్టర్, క్లస్టర్ ఇంచార్జ్ కోరాబు శ్రీనివాస నాయుడు, పంచాయతీ అధ్యక్షులు కె వి ఎస్ ఎస్ వర ప్రసాద్, యూనిట్ ఇంచార్జ్ ఎస్ వెంకటరమణ, బూత్ ఇన్చార్జి లోచెలి సత్య నారాయణ, సెగ్గె చిన్నబ్బాయి, వంతల నాయుడు, తుర్రే ఆనంద్ రాజు, తుర్రే కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ సబ్ సెంటర్‌కి ఐరన్ మెస్ వాటర్ ఫిల్టర్ అందజేత

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం గుడివాడ సచివాలయం ఒక్కటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఐరన్ మెసులు, వాటర్ ఫిల్టర్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి చుట్టూన రక్షణ లేకుండా పోయిందని, అందులో భాగంగానే నా సహాయంగా ఏఎన్ఎమ్ సువర్ణ, సిహెచ్ మహేశ్వరి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఈ పరికారాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మానికి వైస్ ప్రెసిడెంట్ బూరెడ్డి రామ్ నాయుడు, ఆశా వర్కర్ సరస్వతి, దాసమ్మ, కొండమ్మ, వెంకటలక్ష్మి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కోసం ధర్మ చేస్తున్న సేవలపై అభినందనీయం : కలెక్టర్

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా వ్యాప్తంగా 24 మండలాల పరిధిలో దివ్యంగుల కోసం ట్రైబల్ డిజేబుల్ వెలేర్ సొసైటీ డైరెక్టర్ బి బి.ధర్మ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మన్నారు .బుధవారం అంతర్జాతీయ విభిన ప్రతిభవంతుల దినోత్సవంలో భాగంగా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ పీవో తో కలిసి ఘనంగా సన్మానించి షీల్డ్ అందజేసి అభినందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమమే ధ్యాయంగా సమిష్టిగా పనిచేస్తుండడం ఎంతో ఆదర్శనీయమన్నారు. ఇప్పటికే దివ్యాంగుల కోసం అనేక పోరాటాలు చేస్తూ వారికి ఉపయోగంగా అన్ని రకాల సేవలు అందిస్తున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేపట్టి దివ్యాంగుల సంక్షేమం కోసం క ృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ డిజే డిజేబుల్ వెలేర్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారుడికి హెల్మెట్ తప్పనిసరి : ఎస్సై

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని రింతాడ జంక్షన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ కె.సురేష్ వాహనాలు తనిఖీ నిర్వహించారు. తరుచుగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయిన్నారు. వాహనదారులకు హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్సు ఖచ్చితంగా కలిగి ఉండాలన్నారు. అలాగే వాహనా రికార్డులు లేనియెడల చట్టపరమైన చర్యలు తప్పవని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ ఎడ్యుకేషన్‌పై ప్రారంభమైన సెమినార్

డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డా. విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : డిజిటల్ ఎడ్యుకేషన్ పై రెండురోజుల సెమినార్‌కు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యురాలు డాక్టర్ యం. విజయభారతి ఆధ్వర్యంలో పి.యం.ఉష స్కీమ్ సహకారంతో "డిజిటల్ ఎడ్యుకేషన్-పాలసీ ఇంప్లికేషన్ ఇన్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ: ప్రాస్పెక్ట్స్ & ఛాలెంజెస్" అనే అంశంపై రెండురోజుల సెమినార్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్‌కు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ శర్మ వి.ఎస్. వేలూరి కీలకోపన్యాసం చేశారు. రిసోర్స్ పర్సన్స్‌గా జి.డి.సి నందికొట్కూరు కామర్స్ అధ్యాపకురాలు డాక్టర్ పరిమళాదేవి, క్లస్టర్ విశ్వవిద్యాలయం కర్నూలుకు చెందిన కె.వి.ఆర్ డిగ్రీ కళాశాల మాథమెటిక్స్ అధ్యాపకురాలు డాక్టర్ టీ. సునీత లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ముందుగా కళాశాల మైదానంలో ఉన్న మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తోలుబొమ్మలాట, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, థింసా నృత్యాలతో కళాశాల ఆవరణ కళకళలాడింది. సెమినార్ ను పురస్కరించుకొని రెండు రోజులపాటు పలువురు పరిశోధకులు తమ పరిశోధన పత్రాలను సమర్పించనున్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మినుముల శ్రీనివాస్ పాత్రుడు, పి యం ఉష కోఆర్డినేటర్ డాక్టర్ వి రమణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 15న రక్తదాన శిబిరం

తహసిల్దార్ త్రివేణి

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : ఈనెల 15న మండల కేంద్రం లో ఇండియన్ బ్లడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో రక్తదాన శిబిరం నిర్వహి స్తున్నట్లు మండల తాసిల్దార్ త్రివేణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో ఉద్యోగస్తులతోపాటు ప్రతి ఒక్క యువత పాల్గొని రక్తదానం చేసి విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి ఐటీడీఏ పిఓ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామాల యువతతో పాటు ప్రతి ఒక్క ఉద్యోగస్తులు పాల్గొవాలని ఆమె చెప్పారు.

పర్రెడ, పెద్దపుట్టు బూతులపై సురేష్‌కుమార్ టీం పరిశీలన

- తెదేపా పార్టీ బలుపేతానికి కృషి - స్థానిక ఎన్నికల గెలిపే లక్ష్యం

విశాలాంధ్ర-పెదబయలు : తెదేపా అధిష్టానం గత సార్వత్రిక ఎన్నికల్లో అతి తక్కువగా పోలైన బూతులపై కొంతమంది పరిశీలకులుగా నియమించి అక్కడున్న వివిధ సమస్యలపై పరిశీలన చేసి అధిష్టానానికి నివేదిక అందించాలని లక్ష్యంతో పరిశీలకులుగా నియమించారు. అందులో భాగంగా పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, కొంతేలి వెంకటప్రసాద్, మూర్తి బాబు తదితరులను ఒక టీముగా తెదేపా అధిష్టానం నియమించడం జరిగింది. దీనిలో భాగంగా వారికి అప్పజెప్పిన బూతులలో రెండు రోజులు పర్యటన చేసి అక్కడున్న పరిస్థితులపై బూత్ ఇంచార్జులతో కలిసి అక్కడ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. బుధవారం పెదబయలు మండలం బర్రెడలో 51వ బూత్ పెద్దాపుట్టు 52వ బూతులపై పరిశీలన చేసి అక్కడ సమస్యలపై అడిగి తెలుసుకుని నివేదికను తయారు చేశారు. ఆ బూతులలో ఉన్న ప్రజలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి సంక్షేమల పై వివరించారు. స్థానిక ఎలక్షన్లకు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు క ృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బూతు ఇన్చార్జిలు మల్లేశ్వరరావు, అప్పన్న లతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఎటపాక : అల్లూరి జిల్లా,ఎటపాక మండలం గుండాల పంచాయతీలో బుధవారం నాడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కూటమి ప్రభుత్వం నాయకులు, స్థానిక సర్పంచ్ లు. ఈ సందర్భంగా కూటమి నాయకులు రావి మాధవరావు, టి డి పి సీనియర్ నాయకులు చేకూరి. సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, దళారులకు విక్రాయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధర పొందాలని కూటమి నాయకులు అన్నారు. అలానే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినగుండాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గుండాల, పురుషోత్తపట్నం, రాయణపేట రైతులు సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గుండి సీతామహాలక్ష్మీ,మాజీ వైస్ ఎంపిపి రావి. మాధవరావు,ఉపసర్పంచ్. తోట. శశి,చేకూరి. సత్యనారాయణ,మాదినేని. రమేష్, , గార్లపాటి. చంద్రశేఖర్,పుట్టి. వెంకట అప్పారావు, గుండాల పీసా కమిటీ కార్యదర్శి ఇరపా. అజయ్, అప్పారావు,సిసం. అర్జున్,అగ్రికల్చర్ అధికారి, గుండి. రాము రైతులు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన మండల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కూనవరం : మండల కేంద్రంలోని ఉన్న ప్రాథమిక పాఠశాలలోయుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కన్నయ్య అన్నారు.యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా చెడ్డ జయరం, అధ్యక్షులుగా ఎస్. బాలకృష్ణ, కోశాధికారిగా గుజ్జల దుక్కు కార్యదర్శులు గా బి. శ్రావణ్ కుమార్, జె. రాజ్ కుమార్, జె. పద్మనాభం, సిహెచ్. ఆనంద్, ఎం. మోహన్ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిణామాలు పరిస్థితులు బట్టి మరింతగా చైతన్యం కావాల్సిన ఆసిధ్య అవశ్యకత ఉందని చెప్పారు. ప్రభుత్వ విధానాలు ని రంకుశంగా ఉన్నాయని, ఈ విధానాలపై పోరాటం తప్పదు అన్నారు. అనంతరం అమర జీవి చిన్నపాటి లక్ష్మయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు.

పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంట లేక దుర్గంధం

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని రింతాడ గవర్నమెంట్ ఆశ్రమ పాఠశాలలో వంట గది ఆవరణంలో కనీసం ఇంకుడు గుంట లేక అన్నం వండే వార్సే గంజి, కడిగిన నీరు గ్రామస్తులు తిరిగే రోడ్డుపై వంపించడంతో మురిగి దుర్గంధం వెదజల్లుతుందని వెంటనే ఇంకుడు గుంట ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. స్కూల్ పిల్లలు పక్కన భోజనాలు చేస్తారన్నారు. వారు తినే అన్నంలో మురుగు లో వాలిన ఈగలు, దోమలు వాలితే పిల్లలకు వాంతులు విరోచనాలు అయితే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. పాఠశాల యాజమాన్యానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు గ్రామస్తులు వారన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు గ్రామస్తులు కోరారు.

బూసుకొండ గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర-సీలేరు : వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జీకేవీధి మండలం బూసుకొండ గ్రామంలో సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కిశోర్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. బంకించంద్ర చటర్జి రచించిన వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకరరావు, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అమరవీరుల సభను జయప్రదం చేయండి : సీపీఎం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : ఈనెల 21న చింతూరులో నిర్వహించే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని,ఇంటికో మనిషి ఊరికో బండి కదిలి రావాలని సిపియం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి చొక్కనపల్లి గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈప్రాంతంలో ప్రజాసమస్యల పరిష్కారం కొరకు ఎర్రజెండా చేతపట్టుకుని అనేక మంది ప్రజా నాయకులు ప్రజా ఉద్యమాలు నడుపుతూ అమరులయ్యారని వారిని స్మరించుకుంటూ జరుపుకునే ఈ అమరవీరుల సభలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు పంకు. సత్తిబాబు, తోడం.రాజు గొంది ధారయ్య పెట్ట ఏసుబాబు సున్నం సీతమ్మ తోడం చిన్న భూబమ్మ తెల్లం. రాములమ్మ, తోడం గాలి దేవుడు అమరావతి, వెంకమ్మ, సోడి శ్రీను, పులినాగేశ్వరరావు, తోడం అనిల్, వెంకటేష్, సున్నం. బాలకృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి చైర్మన్ జమాల్‌ఖాన్ 50 రగ్గులు వితరణ

విశాలాంధ్ర-చింతూరు : ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు చలికి ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని స్థానిక జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ బుధవారం 50 రగ్గులను ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డి సమక్షంలో అందజేశారు. మన్యంలో చలి రోజురోజుకు ఉధృతం కావడంతో ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన రోగులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితిని ట్రస్ట్ చైర్మన్ కు సూపర్నిడెంట్ వివరించగా జమాల్ ఖాన్ రగ్గులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రియాజ్, పి సాల్మన్ రాజు, ట్రస్ట్ సభ్యులు నటరాజ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-చింతూరు : చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం విచ్చేసి, విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవుడు స్వతంత్రంగా జీవించి, తన మనుగడ కాపాడుకోవడానికి మానవ హక్కులు ఊతమిస్తాయన్నారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్షకు గురికాకుండా సమాన హక్కులతో జీవించాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 1948 డిసెంబర్ 10న పారిస్ వేదికగా ప్రపంచంలోని దేశాలన్నీ ఓ ఒప్పందంపై సంతకం చేసినప్పటి నుండి డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్. అప్పనమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత ప్రజలకు ఆరు ప్రాథమిక హక్కులను ప్రసాదించడం జరిగిందన్నారు. ఆ హక్కులకు భంగం కలిగినప్పుడు పౌరులు న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డా.వై.పద్మ, డా. కె.శకుంతల, జి.హారతి, కే. శైలజ, ఆర్.మౌనిక, బి. శ్రీనివాస్ రావు, ఎన్. ఆనంద్, కె. కీర్తి, ఆర్. కిరణ్మయి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

డివైయిండర్‌ను ఢీకొట్టి బైక్ బోల్తా... ముగ్గురుకి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కొయ్యూరు : ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనం పై వెళుతూ ప్రమాదవశాత్తూ రోడ్డు డివైయిండర్ ను ఢీ కొట్టిన సంఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా వారిలో ఒకరి పరిస్థితిలో విషమంగా ఉండటంతో ఆ వ్యక్తినీ మెరుగైన వైద్యం కొరకు హాస్పటల్‌కు తరలించినట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు మండలం పెదమాకవరం సమీపంలో జాతీయ రహదారి రోడ్డు మలుపులో కంప రేగుల నుంచి రామరాజుపాలెం వస్తుండగా వీరు బైక్ పై వస్తు రోడ్డు డివైయిండర్‌ను బలంగా బైక్‌తో ఢీ కొట్టినట్టు ఎస్ఐ తెలిపారు. వీరిలో పనసల సత్తిబాబు,(36) (కంపరేగుల) లోతా రాజబాబు(35) (రామరాజుపాలెం) అనే యువకులకు స్వల్ప గాయాలు కాగా, పనసల రాజు(32) (కంపరేగుల) అనే యువకుని పరిస్థితి విషమం గా ఉంటడంతో ముగ్గురిని కొయ్యూరు ఎస్ ఐ దగ్గరుండి కృష్ణ దేవి పేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్య నిమిత్తం నర్సీపట్నం ఏరియా హాస్పటల్‌కి వైద్య నిమిత్తం తరలించినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బ్లాక్ రైస్ వినియోగము ఆరోగ్యానికి ఎంతో మేలు

గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఉమాజ్యోతి వెల్లడి

విశాలాంధ్ర -జియ్యమ్మ వలస :మండలంలోని పరజ పాడు పంచాయతీ పరిధిలో బుధవారం రస్తా కుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఉమా జ్యోతి ఆధ్వర్యంలో గ్రామంలో మహిళా రైతులతో బ్లాక్ రైస్ వినియోగం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్లాక్ రైస్ వాడడం వలన మన జీవనశైలిలో వచ్చే అనేక రకాల వ్యాధులను నియంత్రణకు ఆస్కారం ఉంటుందని ఆమె అన్నారు. ముఖ్యంగా షుగర్ (మధుమేహం) వ్యాధిని నియంత్రించుకోవచ్చని ఆమె అన్నారు ఈ బ్లాక్ రైస్ వలన అనేక రకాల ఆహార ఉత్పత్తులు తయారు చేసుకోవచ్చని అన్నారు. అనంతరం ఈ బ్లాక్ రైస్ తో పాయసం కిచిడి ఏ విధంగా తయారు చేయాలో అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా రైతులు, అధిక సంఖ్యలో మహిళలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

డిగ్రీకళాశాలలో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర- పార్వతీపురం:స్థానిక శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారంనాడు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కమిషనర్ ఆదేశాలమేరకు ఘనంగా నిర్వహించారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి మాట్లాడుతూ 1948 డిసెంబరు 10న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రపంచ దేశాలన్నీ మానవ హక్కుల దినోత్సవ ప్రకటనను ఆమోదించి ప్రతీఏటా డిసెంబర్ 10న ప్రవంచ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించే విధంగా ప్రకటన చేశారన్నారు. కుల,మత, లింగ ,వర్ణ, బాష తారతమ్య బేధం లేకుండా అందరికీ సమానత్వముగా హక్కులు కల్పించడం జరిగిందన్నారు. మానవునికి ఉండే పౌరహక్కులు, ప్రాథమిక హక్కులు,రాజకీయ హక్కులు తదితర హక్కుల గూర్చి పూర్తిగా వివరించారు. మానవహక్కులనేవి ప్రతి వ్యక్తికి ప్రాథమిక హక్కులు అవి సమానత్వము మరియు గౌరవప్రదమైన జీవితాన్ని గడవడం కోసం అవసరమన్నారు. జాతి, మతం, లింగం,భాష లేదా ఏదైనా ఇతర హోదా ఆధారంగా వివక్షత ఉండకూడదని అన్నారు. అదేవిధంగా జీవించే హక్కు స్వేచ్ఛ మరియు వ్యక్తిగత భద్రత కాపాడటం దీని ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ప్రతి వ్యక్తికి విద్య, ఆరోగ్యం, పని మరియు తగినంత జీవన ప్రమాణాలను పొందే హక్కు ఉంటుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈహక్కులను ప్రోత్సహించడం మరియురక్షించడంఐక్యరాజ్యసమితియొక్కలక్ష్యమన్నారు.వ్యక్తుల సర్వతోముఖఅభివృద్ధికిహక్కులుఎంతగానోఉపయోగపడతాయని తెలిపారు.అటువంటి హక్కులకు, మానవుని జీవితానికి భంగము వాటిల్లితే జాతీయ మానవ హక్కుల కమిషన్, రాష్ట్రీయ మానవ హక్కుల కమిషన్ కు వివరించే విధానాలను వివరించారు. కళాశాల అధ్యాపకులు దేనికి సంబంధించి పూర్తి వివరాలను తెలియజేస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి ఈకార్యక్రమంలో సీనియర్ అధ్యాపకురాలు కె.రోజా, ఎన్ సి సి కెప్టెన్ గుప్తా,అధ్యాపకులు కొత్తాడ శంకర రావు,ఎన్ సత్యనారాయణ,బంకురుతిరుపతిరావు,ఎం.రమేష్,వైకుంఠరావు,కె శ్రీనివాసరావు, ఎన్వెంకటరమణ,టికిషోర్‌కుమార్,నరేంద్ర, జగదీశ్వరరావు, హేమసుందరరావు, గణేశ్ కుమార్, మాధవనాయుడు,వాసు,సురేష్, నవీన్ కుమార్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సేవ చేసేందుకు నాంది ఎన్ ఎస్ ఎస్

విశాలాంధ్ర-పాలకొండ:సేవలు చేసేందుకుఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ విద్యార్థినీవిద్యార్థులకు దోహదపడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్యాంబాబు పేర్కొన్నారు.డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరుగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాలు ముగింపుకు చేరుకున్నాయి ఈముగింపు సమావేశం స్థానిక పల్ల బాబ్జి నగర్లో నిర్వహించారు ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అంకిత భావాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు ,ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐదవవార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెలమల మన్మధరావు మాట్లాడుతూ విద్యార్థులు సంఘ సేవతో పాటు ఉన్నత చదువులు చదువుకొని తల్లితండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు కళాశాలను సొంత నిధులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దిన ప్రిన్సిపాల్ శ్యాంబాబును ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు చక్కని ఆహ్లాదకర వాతావరణంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ ముగింపుదశకు తీసుకో రావడం ఆనందమని అన్నారు ఇంతటిచక్కటి వాతావరణంలో ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమానికి దోహదపడిన సేవకి నిలువెత్తు నిదర్శనం అయినటువంటి పల్ల కొండబాబును ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు,యోగ గురూజీ జనార్దన్ మాస్టారు విద్యార్థిని విద్యార్థులకు యోగ పై ప్రత్యేకతరగతిని నిర్వహించారు విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించారు చివరిరోజు సమావేశానికి విచ్చేసిన అందరికీ మరియు ఎన్ ఎస్ ఎస్ వలంటీర్లకు అధ్యాపకులకు అతిథులకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రతినిధి పల్ల కొండలరావు భోజన ఏర్పాట్లను చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కడగల వెంకటరమణ పడాల రాంబాబుకిల్లారి మోహన్‌రావు అడపబాబ్జినాయుడు కోడం విజయకుమార్ సత్యసాయి విద్యాసంస్థల అధినేత దుబా వెంకటరమణ సారిపల్లి సంతోష్ ఎన్ ఎస్ ఎస్ పివోలు బి జయమణి బి రాజు విజయ్ కిరణ్ కాంతారావు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ పై అవగాహన

విశాలాంధ్ర- సీతంపేట:దోనుబాయి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ క్రైమ్, గంజాయి అక్రమ తరలింపు, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్స్ వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అవగాహన కల్పించారు. మన్యం ప్రాంతంలో నాటు సారా తయారుచేసిన అమ్మకాలు జరిగిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహణపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందన్నారు.

మానవ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర -పార్వతీపురంరూరల్: బాలల హక్కులు మానవ హక్కుల పై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలని సీనియర్ న్యాయవాది జోగారావు అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా మండలంలోని ఎంఆర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం హక్కులపై అవగాహన కల్పించారు. లీగల్ సర్వీస్ అథారిటీ మరియు అపహోల్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా కలిసి ప్రజా సంకల్ప వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది జోగారావు పలు అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కులతో పాటు బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై వివరించారు. కార్యక్రమంలో లీగల్ అథారిటీ ప్రతినిధులు ఎం.వి.రమణ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సత్యనారాయణ, శ్రీహరి పాల్గొన్నారు.

క్షేత్ర సహాయకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర -సాలూరు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోఫీల్డ్అసిస్టెంట్(క్షేత్ర సహాయకులు)లగా పనిచేస్తున్న వారి వేతనాలను పెంచాలని,కనీస వేతనం రూ.26 వేల రూపాయలు గా అందించాలని ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నాయకులు స్థానిక ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి కి వినతిపత్రం అందజేశారు.గడిచిన 19 సంవత్సరాలగా ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ లగా విధులు నిర్వర్తిస్తూ గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న తమకు తక్కువ మొత్తంలో వేతనం అందిస్తున్నారని వాపోయారు.అతి తక్కువ జీతంతో కుటుంబ పోషణ కష్టతరమవుతుందన్నారు.దీనికి తోడు ఇటీవల కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ లపై వేధింపులు అధికమయ్యాయన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఫీల్డ్ అసిస్టెంట్ లకు మేలు జరుగుతుందని తామంతా భావించామని అయితే గత ప్రభుత్వం మాదిరిగానే కూటమి ప్రభుత్వం లో కూడా అకారణంగా ఫీల్డ్ అసిస్టెంట్ లను తొలగింపు తో కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు దాపురించాయని వెల్లడించారు.కొంతమందిచే బలవంతపు రాజీనామాలు చేయిస్తున్నారని అన్నారు.ఇటువంటి తరుణంలో ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.తమ న్యాయమైన డిమాండ్ లకు పరిష్కారం చూపాలన్నారు.మాన్‌డేస్ విధానం రద్దుచేసి మండల స్థాయి లో బదిలీ సౌకర్యం కల్పించాలని కోరారు,ఎన్ఎమ్ఎమ్ఎస్ నందు కూలీల హాజరు,హెడ్ కౌంటింగ్ అప్‌లోడ్ సర్వర్ లోపాలనుసకాలంలోసరిదిద్దాలన్నారు.ప్రభుత్వాలుమారినప్పుడల్లా ఫీల్డ్ అసిస్టెంట్ లను తొలగించకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.విధి నిర్వహణ లో మరణిస్తే కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.అర్హత అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్ లకు పదోన్నతి కల్పించాలని విన్నవించారు.యాప్‌లభారంపెరుగుతున్నందున5జీమొబైల్,సిమ్ లు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు మర్రి శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం మండల అధ్యక్షుడువడిశెట్టి.రామకృష్ణ, ప్రసాద్,బాలకృష్ణ,ఒంటి పరమేష్,అరసాడ తిరుపతి, మర్రి పోలీసు, కొత్తల శ్రీను,అల్లు మహాలక్ష్మి, వంతల మహేశ్వరి లు పాల్గొన్నారు.

అవగాహన, పరిశుభ్రతతో ఆరోగ్యం భద్రం

ఆరోగ్య అంశాలపై విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించిన ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్

విశాలాంధ్ర -బెలగాం : ఆరోగ్య అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. బెలగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బ్రాంచ్ స్కూల్)ను బుధవారం ఆయన వైద్య సిబ్బందితో కలిసి సందర్శించారు. తొలుత ప్రధానోపాధ్యాయులతో సమీక్షించి విద్యార్థుల ఆరోగ్య వివరాలు, వైద్య సిబ్బంది చేపడుతున్న హెల్త్ స్క్రీనింగ్ పై తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థి ఆరోగ్య సమాచారం హెల్త్ కార్డులో పొందుపర్చాలన్నారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, ఆరోగ్య సూత్రాలు తెలియజేసే పోస్టర్లు, ఫాంప్లెట్లు పాఠశాల ఆవరణలో ప్రదర్శించాలన్నారు. అనంతరం వ్యాధులు, ఆరోగ్య అంశాలపై విద్యార్థులకు ఐఈసి ద్వారా అవగాహన కల్పించారు. ముందుగా వీటిపై వారికి గల పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.
శీతాకాలంలో ప్రబలే వ్యాధులు, అవి దరిచేరకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. చల్లని పానీయాలు, ఆహార పదార్థాలు తీసుకోరాదని, మంచు,
చలిప్రభావంమనపైచూపకుండామఫ్లర్,వెచ్చదనాన్నికలుగజేసే వస్త్రాలు వినియోగించాలన్నారు. డ్రైడే ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.
ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో విబిడిజిల్లాకన్సల్టెంట్‌రామచంద్ర, ప్రధానోపాధ్యాయులు వి. వరప్రసాద్, డెమో గిరిబాబు, సూపర్వైజర్లు వాసుదేవరావు, జయగౌడ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొండబాబుకు అభినందనలు

విశాలాంధ్ర-పాలకొండ:పాలకొండప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఎన్ఎస్ఎస్ సేవా శిబిరానికి ఆతిథ్యాన్ని ఇచ్చినటువంటి టిడిపి అగ్ర నాయకుడు పల్ల కొండబాబును ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్యాంబాబు ఆధ్వర్యంలో మరియు అధ్యాపకులు బుధవారం ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాలకొండ పట్టణంలో మంచి కార్యక్రమాలకు మీరు అందిస్తున్నటువంటి సహాయ సహకారాలు మరువలేనివని, మాకు మా విద్యార్థులకు కళాశాలకు మరియు క్రీడలకు ఎన్నో విధాలుగా సహకరిస్తూ ఉన్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది కౌన్సిలర్ పడాల రాంబాబు తదితరులు ఉన్నారు.

వైద్య సేవలు రోగులకు సక్రమంగా అందించాలి

విశాలాంధ్ర-పాలకొండ:పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని కోరారు ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు నిత్యము అందిస్తున్న భోజన సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు అలాగే ఆసుపత్రిలో అభివృద్ధి పనులు పనితీరును పరిశీలన చేశారు ఈ సమీక్ష సమావేశంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ గొర్లె నాగభూషణరావు ఏరియా ఆసుపత్రి ప్రథమ బాధ్యులు డాక్టర్ కడియం చిరంజీవి నగర పంచాయతీ చైర్మన్ ఆకుల మల్లీశ్వరి కుమార్ అభివృద్ధి కమిటీ సభ్యులు వైద్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జబ్బవాపు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

పశు వైద్యాధికారి ఎన్.ముని కుమార్ బాబు



విశాలాంధ్ర-జియ్యమ్మ వలస : ప్రస్తుతం పశువులలో వచ్చే జబ్బ వాపు వ్యాధి విషయంలో పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నందివాడ ముని కుమార్ బాబు అన్నారు బుధవారం ఆయన ఆధ్వర్యంలో తాళ్లడుమ్మ పంచాయతీ పరిధిలో జబ్బ వాపు వ్యాధి నిరోధక టీకాలు వేయించారు. అనంతరం రైతులతో సమావేశమై పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రాస్తాకుంట భాయి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ అను పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కురుపాం కోర్టు లో మానవహక్కుల దినోత్సవం



విశాలాంధ్ర -కురుపాం:జాతీయ మానవహక్కుల దినోత్సవం ను బుధవారం కురుపాం కోర్టు లో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలు మేరకు కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తో కలిసి మానవ హక్కులు అవగాహన ర్యాలీ న్యాయ వాదులు బరాటం చంద్ర మౌళి ,టి.వి.ఎస్ సోమయాజులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మానవ హక్కు లు ,భాధ్యతలు పై న్యాయవాది బి.చంద్ర మౌళి విద్యార్థులు కు అవగాహన కల్పించారు. పారాలీగల్ వాలంటీర్ అంధవరపు కోటేశ్వరరావు ,ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు ,ఉపాధ్యాయులు అరుణజ్యోతి ,కోర్ట్ సీనియర్ అసిస్టెంట్ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ర్యాలీ

విశాలాంధ్ర-పాలకొండ:వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం పాలకొండలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మరియు మాజీ ఎమ్మెల్యే విశ్వాస రాయికళావతి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేసిన ప్రతులతో వాహనంపై ఎక్కించి ర్యాలీ నిర్వహించారు ముందుగా యాలం జంక్షన్లో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించి పూలమాలలు అలంకరించారు అనంతరము ఈ ర్యాలీ యాలం జంక్షన్ నుంచి కార్గిల్ జంక్షన్ వరకు కొనసాగింది ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పట్టణానికి చెందిన నాయకులు వెలమల మన్మధరావు కనపాక సూర్యప్రకాష్ పాలవలస ధవళేశ్వరరావు దమలపాటి వెంకటరమణ లిల్లీ పుష్పనాదం దుప్పాడ పాపినాయుడు దుంపల రమేష్ బాబు,కోడం విజయకుమార్ ఉపేంద్ర కుమారు నల్లి శివప్రసాద్ కాంతారావు భాను బాబు సుంకరి ధర్మ అధిక సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర -కురుపాం:మానవహక్కులనేవి ప్రతి వ్యక్తికి ప్రాథమిక హక్కులు అవి సమానత్వము మరియు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం కోసం అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాచర్ల కుమారస్వామి అన్నారు.
ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కురుపాం యందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ ఎం కుమారస్వామి మాట్లాడుతూ జాతి, మతం, లింగం,భాష లేదా ఏదైనా ఇతర హోదా ఆధారంగా వివక్షత ఉండకూడదని అన్నారు. అదేవిధంగా జీవించే హక్కు స్వేచ్ఛ మరియు వ్యక్తిగత భద్రత కాపాడటం దీని ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ప్రతి వ్యక్తికి విద్య, ఆరోగ్యం, పని మరియు తగినంత జీవన ప్రమాణాలను పొందే హక్కు ఉంటుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ హక్కులను ప్రోత్సహించడం మరియు రక్షించడం ఐక్యరాజ్యసమితి యొక్క లక్ష్యము అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈరోజు మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామ్మోహనరావు, ఎం రమేష్ కుమార్, మరియు అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థు పాల్గొన్నారు.

క్యాంప్ కార్యాలయంలో టి.డి.పి కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలోని కురుపాం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం గరుగుబిల్లి మండల స్థాయి తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తల సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు మరడాన నారాయణ స్వామి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ-అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం కూటమి అభ్యర్థులు గెలుపొందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కార్యాచరణ రూపకల్పన చేయాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజా పరిచయం, గ్రామ స్థాయి ఎన్నికల వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు ఆమె దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వెలుగు కార్యాలయంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

సి.డి.పి.ఓ యమ్. రాజేశ్వరి

విశాలాంధ్ర -మెంటాడ:మెంటాడ మండలంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సీడీపీవో యమ్. రాజేశ్వరి మాట్లాడుతూ భారతదేశంలో బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.ఆమె మాట్లాడుతూ, "18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం జరిపిస్తే అది చట్టరీత్యా నేరం" అని తెలిపారు. ఇటువంటి బాల్య వివాహాలు జరిపించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధించే నిబంధనలు ఉన్నాయని గుర్తుచేశారు.ఈ సందర్భంగా బాల్య వివాహాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించి, చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసే బాల్య వివాహాల దుష్పరిణామాలను వివరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల్ని అరికట్టేందుకు ముందుకు రావాలని ఆమె అన్నారు. ప్రజలందరి నుండి ప్రతిజ్ఞ తీసుకుని, బాల్య వివాహం కనిపించిన ప్రతిఒక్కరూ అధికారులు సమాచారం అందించాలని కోరారు.కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్వైజర్లు డి. ధనలక్ష్మి, కె. హైమా, ఏపీఎం అన్నపూర్ణ తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మత్తుకు బానిస అయితే యువత చిత్తూ అవుతారు

ఎమ్మెల్యే జయకృష్ణ

విశాలాంధ్ర-వీరఘట్టం: యువత డ్రగ్స్ జోలికి వెళితే జీవితాలు సర్వనాశనం అవుతాయని ఎమ్మెల్యే జయకృష్ణ పేర్కొన్నారు బుధవారం వీరఘట్టంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కోసం సైకిల్ యాత్ర నిర్వహించారు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ సైకిల్ యాత్ర వీరఘట్టంలో అవగాహన సదస్సు విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించారు స్థానిక ఎస్సై జి కళాధర్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం చిత్తు అవుతుందని దీని మూలంగా భవిష్యత్తు సర్వ నాశనం అవుతుందని మీ కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయని అన్నారు ఆంధ్రప్రదేశ్ ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్పు చేసేందుకు పోలీస్ శాఖ సైకిల్ యాత్రతో ప్రజలలో గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో పలు అవగాహన సదస్సులు నిర్వహించి సైకిల్ ర్యాలీ చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎస్సై కళాధర్ డ్రగ్స్ వలన పలు అనర్ధాలను మరియు వాటితో సంభవించే అనారోగ్య సమస్యలను విద్యార్థులకు వివరించారు అలాగే డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటే కఠినమైనటువంటి శిక్షలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు జామి లక్ష్మీనారాయణ ఉదయాన ఉదయభాస్కర్ బల్ల హరి జనసేన జానీ టీడిపి సీనియర్ నాయకుడు పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు నాయకులు కార్యకర్తలు పోలీసు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గొర్రె పందేల స్థావరం పై దాడులు

విశాలాంధ్ర- జియ్యమ్మవలస: పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా స్పెషల్ బ్రాంచ్ సమాచారం తో ఎస్ బి జోనల్ స్టాఫ్ ,ఎస్ టీ ఎఫ్ పార్టీ తో కలిసి సంయుక్తంగా జియ్యమ్మ వలస మండలం, చిన మేరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో సింగనాపురం గ్రామం ఊరు బయట రెండు పందెపు గొర్రెపోతులుతో గొర్రె పందేలాడిస్తుండగా, వారిపై మెరుపు దాడి చేసి రెండు పందెపు గొర్రెపోతులు, ఐదుగురు వ్యక్తులును మరియు 1025 రూపాయలు పట్టుకోవడం అయినది. పిమ్మట చినమేరంగి పోలీస్ స్టేషన్లో చట్టప్రకారం వారిపై కేసు నమోదు చేయడమైనదనిఅన్నారు

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా.

వై ఎస్ ఆర్ సి పి పంచాయతీ రాజ్ విభాగం ఉపాధ్యక్షులు బాబూ భువన మోహన్ రావు

విశాలాంధ్ర- జియ్యమ్మ వలస :జిల్లా అనుబంధ కమిటీల కీలక సభ్యుల నియామకాలు చేపట్టి మండలంలోని పెద బుడ్డిడి గ్రామానికి సముచిత స్థానం కల్పించినందుకు మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణిని మర్యాదపూర్వకంగా ఆమె నివాసంలో మంగళవారం సాయంత్రం కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని పంచాయితీరాజ్ విభాగం ఉపాధ్యక్షులు సీమల బాబు భువన మోహనరావు అన్నారు. అయితే ఇంతటి గుర్తింపును కల్పించి సముచిత స్థానం ఇచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు కు జిల్లా కమిటీలో లో నియమించబడినందుకు రుణపడి ఉంటామని నూతన కమిటీలో పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన (పెద్దబుడ్డిడి ఎంపీటీసీ మాజీ సభ్యులు)సీమల బాబు భువనమోహనరావు అన్నారు. ఆయనతోపాటు జిల్లా జిల్లా కార్యవర్గంలో పెదబుడ్డిడి గ్రామానికి చెందిన మేధావి విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేవల్ల నారాయణరావు, జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా కర్రి చిన్నం నాయుడు జిల్లా ఆర్థిక విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రేవల్ల భోజిరాజులు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరికి ఈ కమిటీలో సముచిత స్థానం కల్పించడం పట్ల గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం లో పాల్గొన్న తహసీల్దార్



విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : విద్యార్థులు చక్కని ప్రవర్తన కలిగి కష్టపడి బాగా చదివి ఉన్నతోద్యోగాలు పొందాలని స్థానిక మండల తహసీల్దార్ శ్రీ శేఖర్ గారన్నారు. జె కె పాడు గ్రామంలో ఏర్పాటు చేసిన 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం లో పాల్గొన్న తహసీల్దార్ విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి ఉండాలని అన్నారు. ఈ ఏడు రోజుల కార్యక్రమాలు మీ దైనందిన జీవితానికి ఉపయోగపడ్డాయని ఆశిస్తున్నాను. అని అన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డా టి శ్రీవరం ఈ ఏడు రోజులు చక్కటి కార్యక్రమాల్లో పాల్గొని శ్రమ దానంచేసారని ఈ అలవాటు మీ జీవితాల్లోనే భాగం కావాలని ఆశించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ రామయ్య ఏడు రోజులపాటు జరిగిన కార్యక్రమాలను వివరించారు. ప్రిన్సిపాల్ గారికి తహసీల్దార్ కి గ్రామస్తులకు వాలంటీర్ లకు విలేకర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్జీవో ప్రతినిధులతో సమావేశం నిర్వహింపు



విశాలాంధ్ర -పార్వతీపురం: నమగ్ర గిరిజనాభివృద్ధిసంస్థ(ఐటిడిఎ) పార్వతీపురంలోని గిరిమిత్ర సమావేశ మందిరంలో బుధవారం అటవీ హక్కుల యాజమాన్య పద్ధతుల గురించి జిల్లాలో పనిచేస్తున్న ఎన్జీవో ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం అటవీ హక్కుల చట్టము మరియు దాని అమలు. దీనితో పాటు, అమలులో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారం దిశగా ఏమి చేయాలనే అంశంపై ఒకరోజు సమావేశం జరిగింది. సమావేశాన్ని ప్రాజెక్ట్ అధికారి (పిఓ), జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ప్రాజెక్ట్ అధికారి ప్రారంభించారు. వారు తమ ప్రారంభ ఉపన్యాసంలో వివిధ సమస్యల గురించి, క్లైములతో పాటు సంభందిత సాక్ష్యధారాలను సమర్పించుట, క్లైముకుల మ్యుటేషన్, వెబ్ పోర్టల్ నందు అపడేషన్స్ మొదలగు వాటియొక్క ఆవశ్యకత గురించి ప్రస్తావించారు. ముఖ్యంగా గిరిజనుల్లో అటవీ హక్కుల చట్టంపై అవగాహన కల్పించడం గురించి వారు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ పిఎంయు వారు ఫెసిలిటేట్ చేశారు. రాష్ట్ర స్థాయి స్టేట్ ఎఫ్ఆర్ఎ సెల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మరియు ఐటి ఎక్స్పర్ట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కమ్యూనిటీ ఫారెస్ట్ రైట్స్ (సిఎఫ్ఆర్) మరియు కమ్యూనిటీ ఫారెస్ట్ రిసోర్స్ రైట్స్ (సిఎఫ్ఆర్ఆర్) అంశాలను ముందుకు తీసుకువెళ్లాలని, దీనిపై దృష్టి సారించి, అర్హులైన గ్రామాల నుంచి క్లెయిమ్స్ ను రూపొందించాలని కోరారు.

ముగింపు : ఈ సమావేశం ముందు ముందు ఈ సమస్యలను ఇరుపక్షాల వారు (ప్రభుత్వానికి మరియు ఎన్జీఓలు) క్షేత్రస్థాయిలోని సమస్యలను స్టేట్ ఎఫ్ఆర్ఎ సెల్ దృష్టికి, అలాగే జిల్లా ఎఫ్ఆర్ఎ సెల్ దృష్టికి తీసుకువస్తే తదనుగుణంగా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఎ విభాగపు రాష్ట్ర కో-ఆర్డినేటర్ బి. ఆదినారాయణ రావు, ఎపిఓ, పార్వతీపురం పి. మురళీధర్, పార్వతీపురం, సీతంపేట, విజయనగరం జిల్లాలకు చెందిన ఆర్ఓఎఫ్ఆర్ జిల్లా కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ నగర పంచాయతీ పరిధి 12వ వార్డు బద్దుకొండ వారి వీధిలో బుధవారం స్థానిక శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ రోడ్డు పనులను పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు.బద్దుకొండ వారి వీధి జంక్షన్ నుంచి ముద్దాడ వారి వీధి వరకు ఈ సిమెంట్ రోడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతినిధి కోడెం విజయకుమార్ కమిషనర్ రతన్ రాజు టిడిపి పట్టణ అధ్యక్షుడు గంట సంతోష్ కుమార్ టేకి రామకృష్ణ కొంచాడా అరుణ్ కుమార్ కోరికన గంగు నాయుడు వెన్నపు శ్రీనివాసరావు పడాల రాంబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

12న రైతులకు మద్దతుగా ఏపీ రైతు సంఘం ఆందోళన

విశాలాంధ్ర-పాలకొండ : ధాన్యం అమ్మకాల్లో రైతులకు జరుగుతున్న అన్యాయంపై పాలకొండలో ఈ నెల 12వ తేదీ నాడు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 12వ తేదీ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బాధిత రైతులతో కలిసి భారీ ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు ముందుగా శ్రీ కోటదుర్గ ఆలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ జరుగుతుందని అన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటను అమ్ముదాంఅంటే మిల్లర్లు దోపిడీ ఒకపక్క దళారులు హవా మరోవైపు సాగుతుందని దీనికారణంగా యావత్ రైతాంగం తీవ్ర నష్టాలలో కురుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తాము పండించుకున్న పంటలకు ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర కావాలంటే ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. రైతు రోడ్డెక్కితే న్యాయం జరుగుతుందని రైతే లేకపోతే ఏ ప్రభుత్వాలైన కుప్ప కూలిపోవడం ఖాయమని అన్నారు. ఇప్పటికే సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్ జగన్నాథ్ ను కలిసి మిల్లర్ల దోపిడీని రైతాంగ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం ఇస్తున్నట్లు తెలిపారు.

ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్

విశాలాంధ్ర-సీతంపేట : ఏరియా ఆసుపత్రి మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. బుధవారం ఆయన సీతంపేట ఏరియా ఆసుపత్రి మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపించకూడదని అన్నారు. పనులను వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతే ప్రధానం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర హెూంశాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఇందులో భాగంగానే శక్తి యాప్, ఫోక్సో చట్టం, మహిళలపై నేరాలు నియంత్రణ, విద్యార్థినుల కోసం గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మాదకద్రవ్యాల నిర్మూలన వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు శక్తి టీం ఇంచార్జ్ ఏఎస్ఐ లంక శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని కవిటిభద్ర గ్రామంలో గల కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలకు వీటిపై అవగాహన కల్పించారు. ప్రతి మహిళ విద్యార్థిని తప్పనిసరిగా వీటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సంరక్షకులు జ్యోతితో పాటు, గురుమూర్తి, రమలక్ష్మీ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

టెట్ నుండి పూర్తిగా మినహాయింపునివ్వాలి : యుటిఎఫ్

విశాలాంధ్ర-బెలగాం : ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి పూర్తిగా మినహాయింపు నివ్వాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. 2009 విద్యా హక్కు చట్టంలో అవసరమైన సవరణ చేసి 2010 ముందు ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులకు పూర్తిగా మినహాయింపు నివ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మురళీమోహన్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేత కూడా రివ్యూ పిటిషన్ వేసే విధంగా ఒత్తిడి చేయాలని దానితో పాటు పార్లమెంటులో విద్య హక్కు చట్టం సవరణకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు రాత్రి బస చేయాలని రాత్రి సమయంలో 9 గంటలు, 12 గంటలు తెల్లవారి 6 గంటలకు ఫోటోలు అప్లోడ్ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాలు ఇవ్వడం చాలా దుర్మార్గమని వాటిని వెంటనే విరమించుకోవాలని కోరారు. ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలను పెంచి పోషకాహారాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని అంతేతప్ప విద్యార్థుల ఆరోగ్య సమస్యలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేయొద్దని అధికారులకు ఆయన హితువు పలికారు. ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ వార్డన్లను ఎఎన్ఎం లను నియమించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె భాస్కరరావు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఆదివారాలు సంక్రాంతి సెలవులలో ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరుకావాలని విద్యాశాఖ ఆదేశాలు ఇవ్వడం సరికాదని వాటిని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పనిచేసే విధంగా విద్యాశాఖ విధానాలు ఉండాలే కానీ ఒత్తిడి చేస్తే మంచి ఫలితాలు రావని విద్యాశాఖ అధికారులు గుర్తించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు రాత్రి బస చేయాలని రాత్రిపూట ఫోటోలు అప్లోడ్ చేయాలని ఉత్తర్వులను ఉపాధ్యాయులు దహనం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఎఓకు వినతిపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు టి. రమేష్, జిల్లా కోశాధికారి కె. మురళి, జిల్లా కార్యదర్శులు కె. గోవిందమ్మ, ఎం. శంకర్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. మధు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి. వెంకట్ నాయుడు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన

విశాలాంధ్ర-సీతంపేట : దోనుబాయి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ క్రైమ్, గంజాయి అక్రమ తరలింపు, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్స్ వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అవగాహన కల్పించారు. మన్యం ప్రాంతంలో నాటు సారా తయారుచేసిన అమ్మకాలు జరిగిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహణపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందన్నారు.

విధులు ఖచ్చితంగా నిర్వర్తించాల్సిందే

మండల తహసీల్దార్ ఎన్ అప్పారావు వెల్లడి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల పరిధిలో పనిచేస్తున్న ప్రతి వీఆర్వో గ్రామ సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది ఖచ్చితంగా విధులు నిర్వర్తించాల్సిందేనని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని మండల తహసీల్దార్ ఎన్ అప్పారావు స్పష్టం చేశారు. బుధవారం ఆయన వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు పెండింగ్ లో ఉన్న పీజేఆర్ఎస్ సమస్యలు నీటి తీరువా వసూళ్ల రిసర్వే లతో పాటు మరిన్ని అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా మండలంలో ధాన్యం కొనుగోలు మరియు తరలింపు విషయంలో ఎక్కడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని అన్నారు అలాగే రైతుల వద్ద నుండి నీటి తీరువా వసూళ్ల చేయాలని అన్నారు అంతేకాకుండా గ్రామాలలో ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేలలో ఎటువంటి ఫిర్యాదులు భవిష్యత్తులో రాకుండా పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శివయ్య మండల సర్వేయర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సీతారామరాజు, వీఆర్వోలు గ్రామ సర్వేయర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సైకిల్ ఎక్కిన ఎమ్మెల్యే నిమ్మక

విశాలాంధ్ర-వీరఘట్టం : పాలకొండ శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ బుధవారం వీరఘట్టం మండల కేంద్రంలో సైకిల్ ఎక్కి అందరిని ఆశ్చర్యపరిచారు ఇంతకీ విషయం ఏమిటి అంటే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సైకిల్ ర్యాలీ వీరఘట్టం పట్టణములో నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ ఎస్సై కళాధర్ టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షుడు జామి లక్ష్మీనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు ఉదయాన ఉదయ భాస్కర్ బల్ల హరిబాబు పోలీసులతో కలిసి ఎమ్మెల్యే కాసేపు సైకిల్ తొక్కి ప్రచారంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బహుళ పంటలతో నిరంతర ఆదాయం : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ప్రకృతి వ్యవసాయ విధానాలు, బహుళ పంటల సాగు ద్వారా రైతులు నిరంతర ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సందర్శనలో భాగంగా మండలంలోని బందలుప్పి గ్రామానికి సందర్శించి అక్కడి రైతులు అవలంబిస్తున్న విధానాన్ని పరిశీలించారు. గ్రామంలోని కర్రి మురళి అనే రైతు పొలాన్ని సందర్శించి, అక్కడ సాగు చేస్తున్న వివిధ రకాల పంటల నమూనాలయిన ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్స్‌ను పరిశీలించారు. రైతు మురళి తన 0.20 ఎకరాల విస్తీర్ణంలో ఏటీఎం మోడల్‌లో దొండ, రిలే సోయింగ్ పద్ధతిలో చిక్కుడు, వరుసల మధ్యలో మిరప, బంతి, ఆకుకూరలు వంటి బహుళ పంటలు సాగు చేస్తున్నారు. ఈ పంటల ద్వారా ఇప్పటివరకు 80,000 రూపాయల ఆదాయం వచ్చినట్లు కలెక్టర్‌కు వివరించారు. అంతేకాకుండా, పొలం గట్లను వెడల్పు చేసుకుని సాగు చేసిన పంటల ద్వారా 20,000 వరకు అదనపు ఆదాయం వచ్చినట్లు ఆ రైతు సంతోషంగా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా రైతు మురళి మాట్లాడుతూ, తాను ఎటువంటి రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా, కేవలం సహజ సిద్ధమైన వనరులను ఉపయోగించు కొని ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు, కూరగాయలు పువ్వులు పండిస్తున్నానని తెలిపారు. పొలంలో అరటితో పాటు మల్బరీ, పాషన్ ఫ్రూట్, మామిడి, పనస, కంద, లక్ష్మణఫలం, రంఫలం, మునగ మొదలైన పలు రకాల మొక్కలను కూడా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు ఇటువంటి మోడల్స్‌ను అనుసరించి, బహుళ పంటల విధానం ద్వారా ఏడాది పొడవునా ఆదాయం వచ్చేలా ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. “365 రోజులు పొలం మొత్తం పలు పంటలతో కప్పి ఉంచాలి. దీని వలన సూక్ష్మ జీవులు అభివృద్ధి చెంది భూసారం పెరుగుతుంది. భూమిలో సేంద్రీయ కర్బనం శాతం పెరగడం వలన పంటల దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయి,” అని రైతులకు తెలియజేశారు. ప్రధాన పంటతో పాటు అంతర పంటలు సాగుచేసి అదనపు ఆదాయం పొందాలని, కార్యకర్తలు రైతులకు అందుబాటులో ఉండి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి రెడ్డి అన్నపూర్ణ, జిల్లా ఉద్యాన అధికారిసత్యన్నారాయ రెడ్డి, ఎడిఎ వెంకటేశు, మండల వ్యవసాయ అధికారి అశోక్, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకులు (డి.పి.ఎం) ఎం శ్రావణ్ కుమార్‌నాయుడు, డి.పి.ఎం. యు సిబ్బంది, రైతులు ఉన్నారు.

సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అసహనం

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ నగర పంచాయతీ పరిధిలో మూడు సచివాలయాల పరిధిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణపలు శాఖల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు బుధవారం భాసూరు వారి వీధి సచివాలయం రామ కళామందిర్ వీధి వీవర్స్ కాలనీ సచివాలయాల పరిధిలో కోమటిపేట వీధిలో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తల్లికి వందనం రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలు అర్హులైన తమకు రాలేదని పలువురు ఎమ్మెల్యేకు విన్నవించారు దీనిపై ఎమ్మెల్యే వివరాలను ఆరా తీశారు విద్యార్థుల వివరాలు అప్లోడింగ్ చేసే సమయంలో తప్పులు దొర్లితే విద్యాశాఖ అధికారులు ఏమి చేస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత పాఠశాలలో తప్పులు వివరాలు కొట్టినందునే అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు రాలేదని ఎమ్మెల్యే ఈ సమావేశంలో తెలుసుకున్నారు దీనితో తప్పులు దొర్లితే ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని విద్యాశాఖ సిబ్బందిని ప్రశ్నించారు. ఎవరో చేసిన తప్పులకు విద్యార్థుల తల్లిదండ్రులు నష్టపోవాల్సిందే అని ప్రశ్నించారు అన్నదాత సుఖీభవ పథకం చాలా మందికి అర్హులైన అందడం లేదని తన దృష్టికి వచ్చిందని అన్నారు వెంటనే ఈ సమస్యను చక్కదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు పట్టణంలో సచివాలయాల సేవలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నందున అంకితభావంతో సిబ్బంది పనిచేయాలని సూచించారు సమయపాలన పాటించడం లేదని విధినిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. సానిటరీ సెక్రటరీలు పట్టణ పారిశుధ్యంపై దృష్టి సారించాలని కోరారు సచివాలయాల పనితీరుపై కమిషనర్ రత్నరాజు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే ఆదేశించారు ఈ సమీక్ష సమావేశంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ఆకుల మల్లేశ్వరి కుమార్ టిడిపి పట్టణ అధ్యక్షుడు గంట సంతోష్ కుమార్ జనసేన పార్టీ నాయకుడు గరానే సత్తిబాబు వెన్నపు శ్రీనివాసరావు కౌన్సిలర్స్ పడాల రాంబాబు కొడెం విజయకుమార్ కాంతారావు కోలా లక్ష్మి కొరికాన గంగునాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు సచివాలయాల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు : పేదలకు లబ్ధి చేకూరుతుందన్న ఉద్దేశం తో గత ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు పరం చేసేందుకు పూనుకుందని దీనిని రద్దు చేసేవరకు వైకాపా పోరాటం చేస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజల నుండి స్వీకరించిన సంతకాలను బుధవారం ర్యాలీగా జిల్లా కేంద్రానికి తరలించారు.ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి రాజన్నదొర ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావైద్యం ప్రజల హక్కు అని అన్నారు.కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం లో ఈ ఏడాది రాష్ట్రానికి అదనంగా రావలసిన 2500 మెడికల్ సీట్లు కోల్పోయామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. ఎన్నికలలో మేనిఫేస్టోలో ప్రకటించిన విధంగా సూపర్ సిక్స్ హామీల అమలులో విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు విసుగుచెంది ఉన్నారని ప్రజాక్షేత్రంలో కూటమి పార్టీలకు తగిన బుద్ధి చెప్పకతప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, మావుడి శ్రీనివాసనాయుడు, రంగు నాయుడు, వంగపండు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాస్, వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, దండి శ్రీనివాసరావు, గిరిరఘు,జరజాపు మోహన్,యువ నాయకులు కొండగొర్రి ఉదయ్ కుమార్, తదితరులు హాజరయ్యారు.

పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: రాజ మహేంద్రవరంలో ఈనెల 24,25 తేదీల్లో జరిగే జరగబోయే జాతీయస్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ చూపించి స్వర? పతకాలను సాధించాలని, మన్యం జిల్లా పేరును అందరికీ తెలిసేలా కష్టపడి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు. మండలంలోని బంధలుప్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. దీంతో వీరందరినీ సాదరంగా ఆహ్వానించి ఎమ్మెల్యే విజయ్ చంద్ర తన పార్టీ కార్యాలయంలో సాలువల కప్పి అభినందించారు. పుట్టిన ఊరు కోసం ,పెంచిన తల్లిదండ్రుల కోసం, చదివిన పాఠశాల కోసం, స్నేహితుల కోసం కష్టపడి పోటీల్లో మంచి ప్రతిభ చూపించి జిల్లాకు పేరు తీసుకురావాలని జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని సూచించారు. జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న జి లాస్య ప్రియకు ప్రత్యేక సూచనలు చేశారు. క్రీడా పోటీలో పాల్గొనేందుకు వెళ్తున్న తమకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ గౌరవించడం ఎంతో ఆనందంగా ఉందని , చివరి నిమిషం వరకు కష్టపడి విజయం సాధించి సాధించిన పతకాలను ఎమ్మెల్యేకు అంకితం చేస్తామని ఈ సందర్భంగా క్రీడాకారులు అన్నారు.

గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీల జీతాలను పిఆర్సీకి లింక్ చేయాలి

-డిసెంబర్ 12న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు ఎఐటియుసి మద్దతు

- ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్

విశాలాంధ్ర-బెలగాం : రాష్ట్ర అంగన్వాడీ రంగంలో ఒక నూతన అధ్యాయానికి 2023 నాంది పలికింది. ఎఐటియుసి, సిఐటియు, ఐ.ఎఫ్.టి.యు అనుబంధం గల మూడు అంగన్వాడీ సంఘాలు ఐక్య ఉద్యమానికి శ్రీకారం చుట్టాయి. జీతాలతో సహా దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై 2023 సెప్టెంబర్ 25న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేశాయి. ప్రభుత్వం నుండి పరిష్కారం రానందున డిసెంబర్ 12 నుండి మూడు సంఘాల ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించి 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె సాగించారు. ఎస్మాను సైతం ధిక్కరించి పోరాడారు. కొన్ని సమస్యలు పరిష్కరించుకున్నారు. జీతాలు పెంచుటకు స్పష్టమైన వ్రాతపూర్వక హామీని పొందారు. ఆ కాలంలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకత్వం అంగన్వాడీల సమ్మెను బలపరచింది. వారి డిమాండ్లు న్యాయమైనవని ప్రకటించింది. తాము అధికారానికి వస్తే జీతాలు, గ్రాట్యూటీ, మినీ సెంటర్లను మెయిన్‌గా మార్చడం వంటి సమస్యలు పరిష్కరిస్తామన్నారు కానీ అధికారం చేపట్టిన టిడిపి స్పందించక పోవడంతో మరల మూడు సంఘాలు ఐక్య ఆందోళనలు చేపట్టాయి. ధర్నాలు ప్రదర్శనలు చేశారు. పాత మొబైల్స్ వాడకుండా నిరసన తెలియచేశాయి. ఫలితంగా 4,687 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుకోగాలిగారు. కొత్త మొబైల్స్ రాబోతున్నాయి. అయితే జీతాల పెంపు, గ్రాట్యూటీ, రకరకాల యాప్ లు వంటి సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. వాటిని సాధించుకునేందుకు ఎఐటియుసి, సిఐటియు, ఐ.ఎఫ్.టి.యు, అంగన్వాడీ సంఘాలు మరోసారి ఐక్య ఉద్యమానికి సిద్ధం అవుతున్నాయి. అందులో భాగంగా 2023 డిసెంబర్ 12న సమ్మె ప్రారంభించిన రోజును సింబాలిక్ గా తీసుకొని 2025 డిసెంబర్ 12న సింబాలిక్ సమ్మె చేస్తూ అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు పిలుపునిచ్చాయని పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆందోళనకు ఎఐటియుసి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని తెలిపారు. గుజరాత్ రాష్ట్ర హైకోర్టు అంగన్వాడీల జీతాల పెంపుదలకు సంబంధించి సి/ఎల్ పిఎ/363/2025 : 20-08-2025 ప్రకారం అంగన్వాడీ హెల్పర్ ను 4వ తరగతి ఉద్యోగిగా, అంగన్వాడీ వర్కర్ ను 3వ తరగతి ఉద్యోగిగా గుర్తించాలని తీర్పునిచ్చిందని, అంతేకాదు అంగన్వాడీల జీతాలను పే రివిజన్ కమీషన్ (పి.ఆర్.సి) కి అనుసంధానం చేసి పిఆర్సీ రికమెండేషన్స్ ప్రకారం పెంచాలని చెప్పిందని, ఆ ప్రకారం చేస్తే అంగన్వాడీ వర్కర్ లకు రూ.24,800/-లు, అంగన్వాడీ హెల్పర్ లకు రూ.20,300/- కు జీతం పెంచాల్సి ఉంటుందని, హైకోర్టు తీర్పు ఇచ్చిన రోజు నుండి ఎరియర్స్ కూడా ఇవ్వాలని చెప్పిందని, గుజరాత్ మోడల్ డబుల్ ఇంజన్ పరిపాలన అంటూ మాట్లాడే కూటమి పాలకులకు గుజరాత్ హైకోర్టు తీర్పును రాష్ట్రంలో అమలు చేయాలన్న ఆలోచన చేయక పోవడం దుర్మార్గమని కుమార్ అన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల జీతాలు రూ. 7,000/-లు ఉన్నపుడు మున్సిపల్ వర్కర్ల జీతాలు రూ.6,700/-లు మాత్రమేనని కాని నేడు మున్సిపల్ ఆప్కాస్ వర్కర్లు నెలకు రూ.21,000/-లు వేతనం పొందుచున్నారని, యు.జీ.డి వర్కర్ నెలకు రూ.24,500/-లు పొందుతున్నారని, దానికి ప్రధాన కారణం వారి జీతాలు

పి.ఆర్.సి.తో అనుసంధానం (లింక్) చేయడం వల్లనే అన్నది యధార్థం అని కావున అంగన్వాడీల జీతాలను కూడా పి.ఆర్.సి. తో లింక్ చేయాలని డిమాండ్ చేశారు. పనిభారాలు, యాప్ ల వత్తిడిలతో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు మానసిక వత్తిళ్లకు గురౌతున్నారన్నారని, రకరకాల అనారోగ్యాల పాలౌతున్నారని కావున అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి హెల్త్ కార్డులు అందించాలని, అలాగే మిగిలిన 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు 2022 ప్రకారం గ్రాట్యూటీ ఇస్తామన్న హామీని తక్షణమే అమలు చేయాలని, రకరకాల యాప్ లు రద్దు చేసి ఓకే యాప్ ను మాత్రమే వినియోగించాలని, లబ్ది దారులకు నాణ్యమైన సరుకులు అందించాలని, అంగన్వాడీ సెంటర్ల అద్దెలు సకాలంలో చెల్లిస్తూ, ఉచితంగా వంట గ్యాస్ అందించాలని, ఇతర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ డిమాండ్లతో డిసెంబర్ 12న టోకెన్ సమ్మె చేస్తూ జిల్లా కలెక్టరేట్ల వద్ద మూడు అంగన్వాడీ సంఘాల ఆధ్వర్యంలో జరుగు ధర్నాలలో అంగన్వాడీలతో పాటు ఎఐటియుసి శ్రేణులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నామన్నారు. అంగన్వాడీల ఈ ఆందోళనకు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలో మూడు అంగన్వాడీ సంఘాలు మున్ముందు చేపట్టే ఉద్యమాలకు కూడా ఎఐటియుసి రాష్ట్ర కమిటీ మద్దతు ఉంటుందని హామీనిస్తున్నట్టు కుమార్ తెలిపారు. అతనితో పాటు ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రవికుమార్ పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగును పెంచాలి

ఎ ఎం సి చైర్మన్ ముఖి సూర్యనారాయణ

విశాలాంధ్ర-పాచిపెంట : చిరుధాన్యాల సాగుకు గిరిజన రైతులే బ్రాండ్ అంబాసిడర్లు కాబట్టి చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచాలని సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. శతాభి లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆత్మ ఆధ్వర్యంలో జరిగే చిరుధాన్యాల సాగు రైతు శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటూ మొక్కజొన్న పత్తి వంటి పంటలను పండిస్తూ క్రిమిసంహారిక మందులు కలుపు నివారణ మందులు వాడటం వలన భూమి ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా తేనెటీగలు చనిపోతున్నాయని అందువల్లనే గిరిజన గ్రామాలలో తేనెల పూర్తిగా తగ్గిపోతుందని కాబట్టి ప్రకృతితో మమేకమై జీవనాన్ని కొనసాగించే గిరిజనులు ఎట్టి పరిస్థితులలో కూడా రసాయనాలు వాడకూడదని సూచించారు ప్రభుత్వం చిరుధాన్యాలకు మంచి మద్దతు ధర కల్పిస్తుందని కాబట్టి చిరుధాన్యాల విస్తీర్ణాన్ని పెంచాలని దిగుబడి పెరుగుదలకు వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రామయ్య మాట్లాడుతూ కాఫీ తోటల విస్తీర్ణం పెంపుదలకు ప్రభుత్వం సహకరించాలని అలాగే వచ్చే సీజన్లో తప్పనిసరిగా చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచుతామని కొనుగోలు కేంద్రాన్ని గ్రామంలోనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మాట్లాడుతూ ప్రకృతి సేద్య పద్ధతులలో పండించే పంటలకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందని అలాగే చిరుధాన్యాలతో పాటుగా అటవీ ఉత్పత్తులు కూడా పెరిగే విధంగా చూసుకోవాలని అప్పుడే అదనపు ఆదాయం లభిస్తుందని గట్ల మీద సీతాఫలం వంటి ఆదాయాన్ని ఇచ్చే పంటలను వేసుకోవాలని ఏకపంట విధానాన్ని విడనాడి పలు పంటలు చల్లుకుని దానిలో ఆముదం విత్తనాలు వేసుకున్నట్లయితే పంటలు కోతకు వచ్చిన తర్వాత కూడా ఆముదం ఏపుగా పెరగడం వలన భూమి పూర్తిగా కప్పబడి ఉంటుందని ఎండవేడికి గురికాకుండా ఉంటుందని అందువలన భూసారం నశించకుండా కాపాడుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లచ్చయ్య. పీసా సర్పంచ్ సుబ్రహ్మణ్యం స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మరియు గ్రామ పెద్దలు గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకృతి సేద్య ఉద్యోగులు మరియు రైతులు పాల్గొన్నారు.